మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి




# మనం
జనం కోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
## ఉత్తరాంధ్ర జిల్లాలు

గురువారం | 16 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 12


# నేటి నుంచి స్వీయ గణన ప్రారంభం



2వ పేజీలో

**విశాఖపట్నం , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** జనగణన–2027 ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వీయ గణన కార్యక్రమం ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం ఓ ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈ వినూత్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఏప్రిల్ 16 (గురువారం) నుంచి ఏప్రిల్ 30, 2026 వరకు https://se.census.gov.in పోర్టల్ ద్వారా స్వీయ గణన చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, కార్మికులు చురుకుగా పాల్గొని ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. అలాగే ప్రతి స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ సిబ్బంది రోజుకు కనీసం 10 నుంచి 20 మందికి స్వీయ



3వ పేజీలో

## తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత

రెండవసారి పల్లా కు రాష్ట్ర పగ్గాలు : పల్లా శ్రీనివాసరావు



2వ పేజీలో

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఎస్పీ మాధవ్ రెడ్డి

## చందనోత్సవ విజయవంతానికి అంకితభావంతో పనిచేయాలి

- తుది విడత సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్
- సెక్టార్ అధికారులు సమన్వయంతో.. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచన
- ప్రయివేటు వాహనాలను అనుమతించం.. ఒక పాస్ పై ఒక వాహనాన్నే అనుమతిస్తాం : సీపీ

2వ పేజీలో

# కిశోరి వికాసం ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహణ

**విశాఖపట్నం , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగరంలోని *PAPA హోమ్, విశాఖపట్నంలి వద్ద ఈ రోజు లి15.04.2026లి న మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "కిశోరి వికాసం" ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కిశోర బాల బాలికల సాధికారత, భద్రత, విద్యా కొనసాగింపు మరియు నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి ముందు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారి వర్చువల్ విధానంలో పాల్గొని, కిశోర బాల బాలికల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని




2వ పేజీలో

# నేటి నుంచి స్వీయ గణన ప్రారంభం

ఒకటి తరువాయి

గణనలో సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. సమాజంలోని ప్రముఖులు ముందుండి తమ వివరాలను నమోదు చేసుకుని ప్రజల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు. ఈ స్వీయ గణన పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ అని, ఎవరిపైనా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. దేశ భవిష్యత్తు ప్రణాళికలకు అవసరం అయ్యే కచ్చితమైన గణాంకాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రకటన ద్వారా సూచించారు.

# కిశోరి వికాసం ప్రాంతీయ స్థాయి వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహణ




ఒకటి తరువాయి

సూచించారు. ఈ కార్యక్రమానికి మిషన్ వాత్సల్య సంయుక్త డైరెక్టర్ శిరీష ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, కిశోరి వికాసం కార్యక్రమ లక్ష్యాలు, మార్గదర్శకాలు మరియు వేసవి శిబిరాల నిర్వహణ విధానంపై పాల్గొనేవారికి సమగ్రంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సీనియర్ కన్సల్టెంట్ నరసింహమూర్తి , యునిసెఫ్ సీనియర్ కన్సల్టెంట్ మేరీ జాన్స్ , పడాల చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ ప్రసాద్ పాల్గొని, కిశోరి వికాసం కార్యక్రమ అమలు విధానం, యువతలో అవగాహన పెంపు మరియు సమర్థవంతమైన కార్యాచరణపై శిక్షణ మరియు మార్గదర్శకత్వం అందించారు. ఈ ప్రాంతీయ వర్క్‌షాప్‌లో లిపార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మరియు అనకాపల్లి జిల్లాలకు చెందిన మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా మిషన్ కోఆర్డినేటర్లు, CDPO\T, DCPO\T, GSWS, DRDA, ఆరోగ్య శాఖ RKSK నోడల్ అధికారులు, మీఖం మరియు ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 120 మంది అధికారులు మరియు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, కిశోరి వికాసం వేసవి శిబిరాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు.



# చందనోత్సవ విజయవంతానికి అంకితభావంతో పనిచేయాలి

ఒకటి తరువాయి

విశాఖపట్నం , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక చందనోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన తుది విడత సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఉత్సవ ప్రాంతాన్ని మొత్తం 12 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖల నుంచి ముగ్గురు సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించినట్లు తెలిపారు. వీరు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమన్వయంతో పని చేసి, తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. కొండ దిగువన ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి భక్తుల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హోల్డింగ్ ఏరియాలను వినియోగించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాలను పకడ్బందీగా కల్పించాలని ఆదేశించారు. డ్యూటీలో ఉన్న అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని, కమ్యూనికేషన్ లోపాలు తలెత్తిన పక్షంలో ప్రత్యక్షంగా సమన్వయం చేసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సెక్టార్ అధికారులుగా పనిచేసిన అనుభవాన్ని ఈ ఉత్సవాల్లో వినియోగించాలని కోరారు. చందనోత్సవం రోజున సుమారు 2 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశమున్నందున, ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామివారి దర్శనం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, దేవస్థానం అధికారులు బృంద స్ఫూర్తితో పని చేయాలని సూచించారు.

**ఒక పాస్ పై.. ఒక వాహనమే అనుమతి : సీపీ**

ఒక పాస్ పై ఒక వాహనాన్నే అనుమతించేలా నిబంధనలు అమలు చేస్తామని, దీనికి అందరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. వి.ఐ.పి.ల జాబితాను ముందుగానే సిద్ధం చేసి వారికి నిబంధనలను స్పష్టంగా తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దర్శనానికి ఒక్క వి.ఐ.పి.తో పాటు గరిష్టంగా ఆరుగురు సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుందని, దీనికి మించి అనుమతించబోమని స్పష్టం చేశారు. పాస్ ఉన్న వాహనానికి మించి ఎవరైనా వస్తే దేవదాయ శాఖ ప్రత్యేక వాహనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేటు వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, స్పష్టమైన కమ్యూనికేషన్ ద్వారా నియంత్రణ చర్యలు అమలు చేయాలన్నారు. నిబంధనల అమలులో పోలీస్ యంత్రాంగం, దేవదాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సమన్వయం వహించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, దేవస్థానం ఈవో జె. వెంకటరావు, ఆర్డీవోలు సంగీత్ మాధుర్, శేషశైలజ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఎస్పీ మాధవ్ రెడ్డి

ఒకటి తరువాయి

పార్వతీపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) : పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల కాలంలో ప్రమాదవసాత్తు జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన కీ.శే.లు గవర మల్లేశ్వరరావు, పిసి 1361/367 సతీమణి డొల్లు శ్రావణి కి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి చేతులమీదుగా జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజల భద్రత కోసం తమ జీవితాలను పణంగా పెట్టి పనిచేస్తుంటారు. అటువంటి సిబ్బంది అకాల మరణం కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుంది. మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక సమస్యలను, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి కుటుంబంలోని అర్హత కలిగిన వ్యక్తులలో ఒకరికి ప్రభుత్వం కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తూ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేసామన్నారు. ఇటీవల కాలంలో ప్రమాదవసాత్తు జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన కీ.శే.లు గవర మల్లేశ్వరరావు, పిసి 1361/367 సతీమణి డొల్లు శ్రావణి కి కారుణ్య నియామకం కింద చినమేరంగి, ప్రభుత్వ పోలిటెక్నికల్ కళాశాలలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ (టైపిస్ట్) గా నూతనంగా ఉద్యోగం మంజూరు చేయగా, జిల్లా ఎస్పీ నియామక ఉత్తర్వులు అందజేసి అభినందించారు. విధుల్లో తక్షణమే జాయిన్ అవ్వాలని,నిర్వర్తించాల్సిన విధుల గురించి తెలుసుకోవాలని, తమకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖాపరంగా రావాల్సిన ప్రయోజనాలు అందాయ,లేదా అని ఆరాతీసి, రావాల్సిన ప్రయోజనాలు ఏమైనా వుంటే త్వరగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ లు నాగేశ్వరరావు, నాయుడు,రాంబాబు పాల్గొన్నారు.

# అరకు"లో అక్రమ కట్టడాలు..పట్టించుకోని కార్యదర్శి..

## చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘ నాయకుల డిమాండ్



డుంబ్రిగుడ, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) : మండలం లోని అరకు సంత గ్రామంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలను నాయిస్తున్నప్పటికీ అడ్డుకట్ట వేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ అక్రమ కట్టడాలకు ప్రోత్స హిస్తున్న అరకు పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకో వాలనీ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు పి సురేష్ కుమార్, మండల కార్యదర్శి టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు.బుధవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. మండలంలోని అరకు గ్రామ పంచాయతీ అరకు సంతబయలు నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపుల దర్జాగా గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిర్మాణం చేసుకుంటున్నారనీ చెప్పారు. కాసులకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా పంచాయతీ అనుమతులు బినామీ పేర్లతో జారీ చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామ కంఠం,ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురవ్వుతున్నాయని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్న పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన చట్టాలు, హక్కులు కాపాడావలసిన ప్రభుత్వ అధికారులే చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుకాల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. 1/70 చట్టం, పీసా చట్టాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రొజెక్ట్ అధికారులు వెంటనే జోక్యం చేసుకోని పంచాయతీ సెక్రటరీ, వీఆర్వోపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

**కార్యదర్శి వివరణ:**


అరకు సంత గ్రామంలోని జరుగుతున్న అక్రమ కట్టడాలపై ఆయా సంఘం నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎంతవరకు వాస్తవం అన్నదానిపై స్థానిక దివ్యదర్శని దినపత్రిక విలేఖరి చరవాణి ద్వారా పంచాయతీ కార్యదర్శినీ వివరణ కోరగా. నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలుసుకుని నిర్మాణ స్థలాన్ని పరిశీలించినట్లు ఆమె చెప్పారు. నిర్మాణానికి సంబంధించి ప్లానింగ్ అప్రూవల్ పంచాయతీ ద్వారా గిరిజనుడి పేరిట పొంది ఉన్నారని కార్యదర్శి తెలిపారు. అప్రూవల్ గిరిజనుడి పేరిట ఉండటంతో నిలుపుదల చేయడానికి అవకాశం లేదన్నారు. గిరిజన నేతలు నిర్మిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే అడ్డుకట్ట వేయడానికి సిద్ధంగా ఉన్నామని కార్యదర్శి వివరణ ఇచ్చారు.

# క్రెబ్స్ కంపెనీ లే ఆఫ్ ఎత్తివేయాలి : కార్మికుల ధర్నా



కశింకోట (అనకాపల్లి) , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) : క్రెబ్స్ కంపెనీ లే ఆఫ్ ఎత్తివేయాలని, (సిఐటియు) కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ .... బుధవారం చిత్తూరు జిల్లా కసింకోటలో క్రెబ్స్ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కసింకోట తేగాడ ( కొత్తపల్లి ) లో గల క్రెబ్స్ ఫార్మా కంపెనీ గత సంవత్సర కాలంగా మూతవేయడంతో కార్మికులు ఉపాధి కోల్పోయారని, 320 కార్మికులు ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని, ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి కి పదేపదే లే ఆఫ్ ఎత్తివేయాలని కోరినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని. సమస్య పరిష్కరించడం లేదని. కంపెనీ తెరిపిస్తానన్న యాజమాన్యం, ఇప్పుడు కంపెనీలో ఉన్న యంత్రాలు ముడిసరుకు తరలించకపోవడానికి చర్యలు చేపడుతుందని, కంపెనీ తక్షణమే తెరిపించాలని కార్మికులు డిమాండ్ చేశారు. తక్షణమే కంపెనీ తేరిపించాలని, సంవత్సర కాలంగా సగం జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాబురావు, ఏ.అప్పారావు కన్నబాబు, శ్రీను, ఓ.అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది.

# నీటి వనరుల సంరక్షణకు వినూత్న ప్రణాళిక



పార్వతీపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) : జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు వినూత్న ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ బుధవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్షించారు. రీసర్వే, జలధార వంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భూగర్భ జల మట్టాలను పెంచేందుకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన మ్యాపింగ్ విధానాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. శాటిలైట్స్ , ఓఆర్ఐ మ్యాప్స్ ద్వారా వర్షపు నీరు ఎక్కడ పడుతుంది, ఏ చెరువులోకి వెళ్తుంది , ఎక్కడ అదనంగా నిల్వ ఉంది అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి డేటా బేస్ రూపొందిస్తున్నట్టు వివరించారు. మండలాల్లో మరో 1600 పనులను గుర్తించామన్నారు. జలధార కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో 800 చెరువులను గుర్తించి వాటిని అభివృద్ధే లక్ష్యంగా ఎంపీడీవోలు పనిచేయాలన్నారు. జిల్లాలోని నీటి వనరులను మరింత పెంపొందించాలని ఆదేశించారు. నీటి భద్రతను బలోపేతం చేసే పనులను గ్రామ, మండల స్థాయిలో గుర్తింపు ప్రతిపాదించాలని పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం నిధులను సమర్ధవంతంగా వినియోగిస్తూ.. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని సుమారు ఆరు వేల చెరువుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. వాటిల్లో 2,600 చెరువులకు అనుమతులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతగా 135 చెరువులను ఎంపిక చేశామని, వీటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వేలం ద్వారా పంచాయతీలకు జమ చేయాలని సూచించారు. పనుల వివరాలను మొబైల్ యాప్ ద్వారా వెంటనే అప్‌లోడ్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో హేమలత, జిల్లా ప్రణాళిక అధికారి పట్నాయక్, భూగర్భ జలవనరులు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత

**ఒకటి తరువాయి**

విశాఖపట్నం , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) : తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి అదృష్టాన్ని గుర్తిస్తుందని కార్యకర్త పార్టీ అధినేతగా ఎదిగే విధంగా కృషి చేస్తుందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. పల్లా శ్రీనివాసరావుకు రెండవసారి రాష్ట్ర పగ్గాలు అప్పగించడంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకముంచి రెండోసారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన నవ్యాంధ్ర శిల్పి, తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. అట్టడుగు వర్గాలకు, బీసీలకి రాజకీయంగా అండగా నిలబడటం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం. ఒక బీసీ బిడ్డగా నాకు ఈ స్థాయి గుర్తింపు లభించిందంటే అది చంద్రబాబు దూరదృష్టి, బీసీల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూనే.. యువతను ప్రోత్సహిస్తూ తెలుగుదేశం పార్టీని భవిష్యత్ తరాలకు ఒక తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా సగర్వంగా తెలుయజేస్తున్నానన్నారు.తెలుగుదేశం పార్టీ నవశకానికి వారధిగా, కోట్లాది మంది కార్యకర్తల ఆశల ఆశాకిరణంగా ఎదిగిన యువనేత నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం హర్షణీయం. తన అసాధారణ పనితీరుతో, చెక్కుచెదరని సంకల్పంతో అటు పార్టీ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని, ఇటు యువతరాన్ని ఏకతాటిపైకి తెచ్చిన లోకేష్ నియామకం.. టీడీపీ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. నాయకత్వం అంటే కేవలం పదవి కాదు, అంకితభావంతో కూడిన బాధ్యత అని నిరూపించిన ఆయన, రాబోయే రోజుల్లో పార్టీని మరిన్ని విజయ తీరాలకు చేర్చడం ఖాయం. టీడీపీలో కార్యకర్తే అధినేత. సామాన్య కార్యకర్తకు కూడా జాతీయ, రాష్ట్ర స్థాయి బాధ్యతలు ఇచ్చే ఏకైక పార్టీ టీడీపీ అని మరోసారి రుజువైంది. సామాన్య మండల అధ్యక్షురాలిని, క్లస్టర్ ఇంచార్జీలను పార్టీలో అత్యున్నత కమిటీ అయిన పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించడం హర్షణీయం. జాతీయ, రాష్ట్ర కమిటీల్లో నూతనంగా నియమితులైన నాయకులకు హృదయపూర్వక అభినందనలు. మీరు ఎంపిక కావడం మీ శ్రమ, నిబద్ధత, పార్టీ సిద్ధాంతాలపట్ల ఉన్న అనురాగానికి గుర్తింపు. మీ నాయకత్వం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ.. తెలుగుదేశం పార్టీ అన్ని స్థాయిల్లో మరింత బలపడుతుందని, ప్రజాసేవలో స్ఫూర్తిని కల్గిస్తుందని ఆశిస్తున్నాను. మీరు చేపట్టబోయే ఈ కొత్త బాధ్యతల్లో విజయం సాధించాలని పార్టీ తరపున, కార్యకర్తల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# పోక్సో కేసులో ముద్దాయి కి 03 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.28,000/- జరిమానా విధించిన విజయనగరం స్పెషల్ పోక్సో జడ్జి కోర్టు

## :పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్

- బాధితురాలికి రూ. 10వేలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ ....జడ్జి కే.నాగమణి
- దర్యాప్తు అధికారి, స్పెషల్ పి.పి మరియు కోర్టు హెడ్కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ
- ముద్దాయి : పెద్దింశెట్టి ప్రవీణ్ సాయి, S/o లెనిన్ బాబు,21సం.,,విశాఖపట్నం



**పార్వతీపురం , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషనులో 2019 వ సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు : పెద్దింశెట్టి ప్రవీణ్ సాయి, లెనిన్ బాబు,21సం.,,విశాఖపట్నం అను ముద్దాయికి, స్పెషల్ పోక్సో కోర్టు విజయనగరం, జడ్జి కే.నాగమణి 03 సంవత్సరముల కఠిన కారాగార జైలు శిక్ష మరియు రూ. 28,000/-లు జరిమానా విధిస్తూ మరియు బాధితురాలికి రూ. 10వేలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేస్తూ ఏప్రిల్ 15న తీర్పు వెల్లడించినట్లుగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే....పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం పట్టణం మండలం నకు చెందిన పిర్యాది(భాదితురాలు) తేది. 31.01.2019 న మద్యాహ్నం 13.00 గంటల సమయంలో పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినది ఏమనగా పెద్దింశెట్టి ప్రవీణ్ సాయి, S/o లెనిన్ బాబు,21సం.,,విశాఖపట్నం జిల్లా, అను వ్యక్తీ భాదితురాలిని ప్రేమ పేరుతొ నమ్మబలికి శారీరకంగా లోబర్చుకున్నాడని, అనంతరం కలిసిన ఫొటోలున్నాయనీ బెదిరించాడని, తనతో మాట్లాడకపోతే చనిపోతానని బెదిరిస్తున్నారని పిర్యాదు చేయగా, ఆమె పిర్యాదు మేరకు పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెం . Cr.No. 24/2019 u/s 376,354C, 345D, 417,506 IPC, & 6 of POCSO act, & 67 IT act >± (SC No. 74/2021) గా అప్పటి ఎస్సై మహేష్ కేసు నమోదు చేసారు. అనంతరం అప్పటి పార్వతీపురం సబ్ డివిజన్ అధికారి సుమిత్ గరుడ,ఐపిఎస్ ఈ కేసును దర్యాప్తు చేసి, నిందితుడు ని అరెస్టు చేసారు. దర్యాప్తు అనంతరం కోర్టులో తగిన సాక్ష్యాదారాలతో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు..

# ఇంటర్మీడియట్ లో సత్తా చాటిన దేవరాపల్లి తెలుగుపూడి గురుకుల విద్యార్థులు









**దేవరాపల్లి , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఇంటర్మీడియట్ రిజల్ట్స్. మార్చ్ 2026. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలులో సెకండ్ ఇయర్ జనరల్ కోర్సులో 84 మంది గాను 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణలైనారు ఉత్తీర్ణశాతం 94% ఒకేషనల్ కోర్సులో 29 మంది గాను 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణలైనారు ఉత్తీర్ణశాతం 96. 55% మొదటి సంవత్సరం జనరల్ కోర్స్ 84 విద్యార్థులకు గాను 75 మంది ఉత్తీర్ణలైనారు ఉత్తీర్ణశాతం 89.2% మరియు ఒకేషనల్ కోర్సులో 29 మంది విద్యార్థులు గాను 26 మంది విద్యార్థులు ఉత్తీర్ణలైనారు ఉత్తీర్ణశాతం 89.65% కళాశాలలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడం విద్యార్థి వివరాలు సెకండ్ ఎంపీసీ యూ. ప్రవీణ్ కుమార్ 921/1000 మరియు సెకండ్ బైపిసి పి రిషిత 953/ 1000 పరీక్షలలో .. ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులు అందరినీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి బి. రాధ మరియు అధ్యాపక సిబ్బంది అభినందించారు.. అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం తెలుగుపూడి ఇంటర్మీడియట్ రిజల్ట్ మార్చి 2026 ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు ఎంపీసీ గ్రూపు నుండి 29 మంది విద్యార్థులు, మరియు బైపీసీ గ్రూపు నుండి 26 గురు, మొత్తం 55 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 100% ఉత్తీర్ణతో, అందరు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఎంపీసీ విద్యార్థి, కే విష్ణుమూర్తి నాయుడు, 961 మార్కులతో కళాశాలలో టాపర్గా నిలిచాడు. మరియు సెకండ్ ఇయర్ బైపిసి విద్యార్థులు ఎస్. సృజన్ కుమార్ సన్, కే.యోగేంద్ర 831 మార్కులతో బైపీసీ గ్రూపులో టాపర్స్ గా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడం జరిగింది.ఇక మొదటి సంవత్సరం ఫలితాలలో, మొత్తం 49 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వారిలో 47 మంది ఉత్తీర్ణులయ్యారు, 96% ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 429 మార్కులతో పి.జే. శ్యామ్ కుమార్, ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపులో 370 మార్కులతో వై నవీన్ టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మరియు అధ్యాపకులకు కళాశాల సిబ్బంది అందరికీ ఉమ్మడి విశాఖ జిల్లా డి.సి.ఒ.జి. గ్రేస్ ప్రత్యేకించి అభినందనలు తెలియజేశారు. మరియు ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులను ప్రత్యేకించి అభినందించారు.

# పార దర్శకంగా జనగణన - 2027 నమోదు

**జెడ్ సి ఎం.విజయ కుమార్**



**భీమునిపట్నం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మహా విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీ భీమునిపట్నం జోన్ పరిధిలో జనగణన - 2027 పార దర్శకంగా, పక్కాగా నమోదు చేస్తామని జోనల్ కమిషనర్ ఎం. విజయ కుమార్ తెలిపారు.

వినూత్న విధానాలు అమలు చేస్తు ముందు ఇళ్లగణన నిర్వహించి.. ఆ తర్వాత జనగణనకు శ్రీకారం చూడతామన్నారు. గతంలో ఎన్యుమరేటర్లు గడపగడపనకు వచ్చినప్పుడు ఇళ్లల్లో ఎవరూ లేకపోతే జనాభా లెక్కల్లో సరిగా నమోదులు జరిగేవి కావని, ఈ దఫా అంతర్జాలంలో వచ్చే లింకులో స్వీయ నమోదుకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు ఆయున పేర్కొన్నారు. దీంతో పార దర్శకంగా, పక్కాగా నమోదు జరగనుందని అన్నారు. రెండు దఫాలుగా..: తొలుత వచ్చే మే 1 నుంచి 31వ తేదీ వరకు ఇళ్ల గణన చేపట్టనున్నారు. ఇందులో 34 ప్రశ్నలతో వివరాలను ఇంటింటా రాబడతారు. ఇదే ఇళ్లగణనకు సంబంధించి స్వీయ నమోదుకు

ఈనెల 16 నుంచి 30వ తేదీ వరకు అంతర్జాలంలో లింకు అందు బాటులో ఉంచుతున్నారు. రెండో విడతగా 2027 ఫిబ్రవరిలో ఇళ్లతో సంబంధం లేకుండా జనగణన జరగనుంది. ఈ సందర్భంలో ఇళ్లు లేకుండా రోడ్డు మార్జిన్లు, బస్టాండ్లలో తలదాచుకునే వారి వివరాలను కూడా సేకరించి 2027 మార్చి 1న భారతదేశ జనాభా గణాంకాలు విడుదల కానున్నాయి. ఇళ్ల గణన స్వీయ నమోదును జాతీయ జనగణన పోర్టల్ ‘ https://se.census.gov.in వెబ్సైట్, ఫోన్ యాప్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలియచేసారు.

# పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్'..రూ.5 లకే పోషకాహార భోజనం






### - గిరి ప్రాంత ప్రజలకు అన్నపూర్ణ సేవలు.
### - రూ.61 లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్
### నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**పాడేరు, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** గిరిజన ప్రాంత ప్రజల, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ సేవలు పాడేరు గిరి శిఖర ప్రాంతంలో అందుబాటులోకి వచ్చాయని, పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పాడేరు పాత బస్టాండ్ రైతు బజార్ ప్రాంగణంలో రూ. 61 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్ భవనాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు మరియు అల్లూరి జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జీసీసీ చైర్మన్ తో కలిసి మంత్రి బుధవారం ఉదయం అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు ?అత్యల్ప ధరకే భోజనం, కేవలం రూ.5/– లకే నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన భోజనాన్ని ప్రభుత్వం ఈ క్యాంటీన్ ద్వారా అందిస్తోందని,అన్నపూర్ణ సేవలు కూలీలు, నిరుపేదలు, మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులకు ఈ పథకం ఒక వరమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యంగా పేదవాడి ఆకలిని గుర్తించి, పౌష్టికాహారాన్ని తక్కువ ధరకే అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. "గతంలో మాదిరిగానే మళ్ళీ పేద ప్రజల ముంగిటకు అన్నపూర్ణ సేవలను తీసుకువచ్చాం. ముఖ్యంగా పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ రూ.5 భోజనం ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకతతో, నాణ్యతతో ఈ సేవలు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ అనుమతులతో విశాఖపట్నం హరే కృష్ణ ఫౌండేషన్ వారు వి ఎస్ కె శర్మ జోనల్ కో ఆర్డినేటర్ పర్యవేక్షణలో ప్రజలకు అందుబాటులో ఈ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు 350 మంది పేదవారికి ఈ కార్యక్రమం ద్వారా భోజనం అందుతుందని తెలిపారు. ప్రారంభోత్సవం ఆనంతరం మంత్రి , జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పేదవారికి భోజనం వడ్డించి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ కె కృష్ణారావు, జిసిసి డైరెక్టర్ బోర్ర నాగరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక శాఖ అధికారులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వం లక్ష్యం

### - అన్నా క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు

**టెక్కలి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టాలన్నదే అన్నా క్యాంటీన్ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర వ్యవ సాయయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు, బుధవారం టెక్కలిలో అన్నా క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు తీసుకొచ్చినా, అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం పెట్టినంత ఆనందం ఎప్పుడూలేదన్నారు. తమిళనాడులో జయలలిత పెట్టిన క్యాంటీన్లను స్టాలిన్ కొనసాగించారని ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మా త్రం పేదల కడుపు కొట్టిందని విమర్శించారు.ఎన్టీఆర్ పేరు నచ్చకపోతే మరో పేరు పెట్టి కార్యక్రమం కొనసాగించాలని అడిగామని.. కానీ జగన్ మనసు కరగలేదని మంత్రి మండిపడ్డారు. జగన్ దుర్మార్గుడు అంటూ తీవ్ర స్థాయిలో మండి పడ్డారు, వైకాపా ప్రభుత్వం కక్షగట్టి మూసివేసిన అన్న క్యాంటీన్లను కూటమి అధికారంలోకి వచ్చాక పునఃప్రారంభించామన్నారు, జగన్ అన్నా క్యాంటీన్లు మూసివేస్తే, టీడీపీ నేతలు స్వచ్ఛందంగా పేదలకు అన్నం పెట్టారని గుర్తుచేశారు.ప్రతి నియోజకవర్గంలో ఒక అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారని చెప్పారు. నేడు రాష్ట్రంలో 67 అన్న క్యాంటీన్లు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారన్నారు, ప్రతి పేదవాడికి మూడు పూటలా కడుపు నిండా అన్నం పెట్టాలన్నదే కూటమి ప్రభుత్వం ఆశయమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పేదలు, పట్టణానికి ఉ పాధి వచ్చిన కూలీలు, కార్మికులు, అన్నార్తుల ఆకలి తీర్చేందుకు రూ.5 రూపాయలకే కడుపునిండా



భోజనం పెట్టేందుకు అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు, ఇప్పటివరకు రాష్ట్రంలోని మున్సిపల్, కార్పొరేషన్ లలో 207 అన్నా క్యాంటీన్ లు నిర్వహిస్తుండగా, నేటి నుంచి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి హొకొత్తగా 67 అన్నా క్యాంటీన్ లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా టెక్కలి నియోజకవర్గం లో రెండు అన్నా క్యాంటీన్ లు నిర్వహించడం అంతులేని ఆనందాన్నిచ్చిందని సంతృప్తిని వ్యక్తం చేశారు. రోజువారీ కూలీల పనులకు వెళ్ళే వారికి, వృద్ధులకు అన్నా క్యాంటీన్



లు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. ఆహారం నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా పరిశుభ్రమైన వాతావరణంలో భోజనాన్ని వడ్డించేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.అన్నా క్యాంటీన్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తామనే హామీని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆచరణ పెడుతున్నారని చెప్పారు.పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి దీటుగా టెక్కలి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తన ఆశయమని వెల్లడించారు. అనంతరం అన్నా క్యాంటీన్ కు వచ్చిన పేదల కు భోజనాన్ని జిల్లా కలెక్టర్, మంత్రి స్వయంగా వడ్డించారు. పేదల తో పాటు కలసి భోజనం చేసి ఆహార నాణ్యత, రుచిని పరిశీలించారు. బోజన వంటకాల రుచి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**నాణ్యమైన ఆహారాన్ని అందించాలి**

విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం కింద నాణ్యమైన భోజనాన్ని అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను బుధవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంత్రి సందర్శించారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తుంది లేనిది, వడ్డించిన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వంటకాలను స్వయంగా రుచి చూసి విద్యార్థినులతో కలిసి నేలపై కూర్చుని సహపంక్తి భోజనాలను చేశారు. రోజువారి మధ్యాహ్న భోజన పథకం అమలు మెనూను విద్యార్థులకు అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికాహారం లోపం లేకుండా మధ్యాహ్న భోజన పథకం మెనూ పక్కాగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఉన్నత పాఠశాల ఆవరణంలో పచ్చదనం ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దుతామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిరావు, ఆర్డీఓ ఎమ్.కృష్ణ మూర్తి,డి ఎల్ డిఓ అలివేలు మంగ ,ఎమ్ పీ డీ వో రేణుక, తాసిల్దార్ సత్యం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎమ్.సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి తులసి రావు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి కె.రామ కృష్ణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాట్ల దాశరధి, ఉపాధ్యాయులు బి.అరుణ్ కుమార్, ఆర్. శ్రీనివాస్, రామిరెడ్డి, పాల్గొన్నారు

# రహదారి భద్రతా నియమాలు పాటించాలి

**- ప్రమాదాలకు దూరంగా ఉండాలి: ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా**



**చింతపల్లి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** పెరుగుతున్న రహదారి ప్రమాదాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి, ప్రాణాలను కాపాడుకోవాలని చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్, ఆదేశాల మేరకు చింతపల్లి లో విస్తృతంగా రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో సీఐ వినోద్ బాబు, ఎస్సైలు జి. వీరబాబు, ఎం. వెంకటరమణతో పాటు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలోని ముఖ్య రహదారుల మీదుగా నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకూడదు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదు, ట్రాఫిక్ సంకేతాలను ఖచ్చితంగా పాటించాలి వంటి సూచనలు ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా యువత రహదారి నియమాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.ప్రతి చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో మంచి స్పందన లభించిందని, ఇలాంటి అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.

## క్లాప్ మిత్రుల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలి : వైకాపా నేత అరికట ఆంజనేయులు



**గూడెంకొత్తవీది, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** గ్రామాల పరిశుభ్రత కోసం నిరంతరం సేవలందిస్తున్న క్లాప్ మిత్రుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వైసీపీ నాయకుడు అరికట ఆంజనేయులు డిమాండ్ చేశారు. క్లాప్ మిత్రులకు నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల పరిశుభ్రతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికులకు సమయానికి వేతనాలు అందకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అదేవిధంగా, క్లాప్ మిత్రులతో వారి విధులకు సంబంధం లేని ఇతర పనులు చేయించడం సరికాదని, వారిని పరిశుభ్రత పనులకే పరిమితం చేయాలని సూచించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలను విడుదల చేసి, ఇకపై సమయానికి వేతనాలు చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.క్లాప్ మిత్రుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే గ్రామాల పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందన్నారు. జీతాలు విడుదల చేయకపోవడంతో క్లాత్ మిత్రులు కుటుంబ పోషణకై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి జీతాలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థుల ప్రతిభ



**పాయకరావుపేట, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఇంటర్మీడియట్ ఫలితాల లో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించారు, ద్వితీయ సంవత్సరం ఆర్.ఎన్.ఎస్.భవ్య 989/1000 బై.పి.సి విభాగంలో, కె.ఆర్.ఎస్.నగేష్ 986/1000 ఎం.పి.సి. విభాగంలో ప్రథమ సంవత్సరం ఎం.పి.సి విభాగంలో 465/470 సిహెచ్.చంద్రిక, వి.వర్షిణి,ఎస్. నాగ జ్యోతిక బై.పి.సి. విభాగంలో 449/455 వై.ఎస్.కల్యాణి మార్కులు సాధించి అగ్రగాములుగా నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎస్ భానుమూర్తి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం చింతపల్లి ముత్యాలమ్మతల్లి : అమర్‌నాథ్

**చింతపలి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** గిరిజనుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న చింతపల్లి శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ఉంటే ప్రజలందరికీ శాంతి, సుభిక్షం కలుగుతాయని మాజీ ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. తాజా మాజీ సర్పంచ్ దురియా పుష్పలత, హేమంత్ కుమార్ ల ఆహ్వానం మేరకు చింతపల్లిలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతర మహోత్సవాలకు విచ్చేసిన ఆయన, ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం అమర్‌నాథ్ మాట్లాడుతూ, చింతపల్లి, జీకే వీధి మండలాలతో పాటు ఏజెన్సీ ప్రాంత గిరిజనులందరికీ ముత్యాలమ్మ తల్లి ఆరాధ్య దైవమని తెలిపారు. ప్రతి ఏడాది జరిగే ఈ జాతరకు భారీగా భక్తులు తరలిరావడం అమ్మవారి మహిమకు నిదర్శనమని పేర్కొన్నారు. జాతర ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తీసుకున్న చర్యలను అభినందించారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ కు, భాగ్యలక్ష్మి కి ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువతో సత్కరించారు అనంతరం పార్టీ శ్రేణులతో



సమావేశమైన ఆయన, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్రమబద్ధంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె. భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ అధ్యక్షులు పసుపులేటి వినాయకరావు,జెడ్పీటిసి సభ్యులు ఉత్సవ కమిటీ కార్యదర్శి, పోతురాజు బాలయ్య పెదిరెడ్ల బేతాళుడు కమిటీ సభ్యులు, పార్టీ నాయకు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులకు అమర్‌నాథ్ కృతజ్ఞతలు తెలిపారు



# అక్రమంగా మద్యం తరలింపు..ఇద్దరు అరెస్ట్

**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మండల పరిధిలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆనందపురం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్లివానిపాలెం, యాత పేట గ్రామానికి చెందిన డి. వెంకటేశ్వర్లు (25), బొడ్డపాలెం గ్రామానికి చెందిన బోసి అప్పల నరసయ్య (60) అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. కల్లి వానిపాలెం గ్రామంలో జరగనున్న అమ్మవారి పండగ మరియు జాతరను పురస్కరించుకుని, అక్కడికి వచ్చే భక్తులకు అధిక ధరలకు మద్యం విక్రయించాలనే ఉద్దేశంతో నిందితులు భీమిలి క్రాస్ రోడ్ పరిధిలోని మద్యం దుకాణాల నుంచి బాటిళ్లను కొనుగోలు చేసినట్లు సమాచారం. ఈ క్రమంలో పాత అమరావతి బ్రిడ్జి సమీపంలో పల్సర్ బైక్‌పై మద్యం తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో ఆనందపురం ఎస్సై పి. శివ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. తనిఖీల్లో ఎటువంటి బిల్లులు, రసీదులు లేకుండా ఉన్న 32 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను భీమునిపట్నంలోని 15వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి వారికి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అస్తవ్యస్తంగా బిట్రగండ రోడ్డు..ఇబ్బందుల్లో గిరిజనులు

## స్పందించని ప్రజాప్రతినిధులు అధికారులు



**డుంబ్రిగుడ, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మండలంలోని కొల్లాపుట్టు పంచాయితీ పరిధి గల గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించిన సమర్పించిన ఎటువంటి స్పందన కనిపించడం లేదని స్థానిక పూర్వ సర్పంచ్ పి రామ్మూర్తి పూర్వ ఎంపీటీసీ ధర్మ నాయుడు, పీసా కమిటీ అధ్యక్షుడు వి కొండలరావు, వైసీపీ నాయకుడు ఎమ్. రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒరిస్సా జాతీయ రహదారి నుండి బొడ్లమామిడి గ్రామం వరకు రోడ్డు అధ్వాన స్థితిలో ఉందన్నారు. అదేవిధంగా వై.కొల్లాపూటు, బిట్రగుండ గ్రామాల రహదారులు కూడ అదే స్థితిలో దర్శన మిస్తున్నాయి. అప్పటి వైసిపి ప్రభుత్వం కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ నేటికీ గ్రామీణ రహదారులు పూర్తి కాకపోవడంతో విచిత్రంగా ఉందని మా గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కొన్నాళ్ళు గడిచిన తర్వాత బిట్రగుండ కల్వర్టు తూతు మంత్రంగా నిర్మాణం చేపట్టి విడిచి పెట్టారు అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిసరాల గ్రామాల గిరిజనులకు అత్యవసరాల సేవలు పొందాలన్న సకాలంలో పొందలేక దీనస్థితిలో కొట్టుమిట్టు ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాంతీయులు వాహనదారులు ఎన్నో ఆనందపడ్డారు. కానీ వారికి దురాసే మిగులుతుందని పేర్కొన్నారు. ఏమైందో ఏమో తెలియదు రహదారులు నిర్మాణం చేపట్టాక గుత్తేదారులు విడిచిపెట్టారు. అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజలు మాత్రం నరకం అనుభవిస్తున్నారు. సంబంధిత అధికారులు సౌరవ తీసుకొని త్వరగా ఈ రహదారులు నిర్మాణం చేపట్టాలని పూర్వ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టియు ధర్నాకు పిలుపు



**గూడెంకొత్తవీది, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టియు ఆధ్వర్యంలో కీలక ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. నూతన ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో, ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రాల్లో, అలాగే 25వ తేదీన విజయవాడలో భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించనున్నట్లు జిల్లా పీఆర్టియు అధ్యక్షులు యు.వి. గిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు, సిపిఎస్ రద్దు, పిఆర్సి అమలు, గిరిజన సంక్షేమ మరియు కేజీబీవీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమానికి మద్దతుగా గూడెంకొత్తవీధి మండలంలోని స్థానిక విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులను కలిసి అవగాహన కల్పిస్తూ కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దొండ కాలేశ్వరరావు, మండల పీఆర్టియు అధ్యక్షులు కె. వసంత్ నాయకత్వం వహించారు. ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ధర్నాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలు ఉపాధ్యాయుల హక్కుల సాధనకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చోడవరంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు






**చోడవరం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఏప్రిల్ 15, చోడవరంలో అన్నా క్యాంటీన్ ను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు బుధవారం ప్రారంభించారు. అధికార కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అన్న క్యాంటీన్ ను సుమారు రూ.61 లక్షలు ప్రభుత్వ నిధులు తో నిర్మించారు. చోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నిర్మించిన అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, ప్రజలు ఎవ్వరూ ఆకలితో బాధపడకూడదు అనే సంకల్పంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలతో అన్నా క్యాంటీన్లను వాడవాడలా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల ఆకలి కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే స్వయంగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి సందర్భంగా కందర్ప రమణమూర్తి. గేదెల్ సత్యనారాయణ. స్వయంభు గౌరీశ్వరాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ గూనూరు సురేష్, సకురు కోటేశ్వరరావు నవుడు సుధాకర్ . నాలుగు మండలాల సర్పంచులు. ఎంపిటిసిలు. జడ్పిటిసిలు. కూటమిప్రభుత్వంనాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభా

## అభినందించిన ప్రిన్సిపాల్ అధ్యాపకులు





**గూడెంకొత్తవీధి , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థినులు కష్టపడి చదివి అద్భుత ఫలితాలు సాధించడం అభినందనీయమైంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న మొత్తం 37 మంది విద్యార్థినుల్లో 36 మంది ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అలాగే మొదటి సంవత్సరంలో కూడా అధిక శాతం విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలు అందించారు. ఈ ఫలితాలు పాఠశాలలో ఉన్న విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయి. వ్యక్తిగత ప్రతిభ విషయానికి వస్తే, మొదటి సంవత్సరం పరీక్షల్లో కిల్లో సుబ్బలక్ష్మి 470 మార్కులకు గాను 440 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో సాగిన సింధు తులసి 1000 మార్కులకు గాను 871 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. వారి కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను అభినందించారు. విద్యార్థినులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కేజీబీవీ పాఠశాలలు విద్యార్థినుల భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేస్తున్నాయి. భవిష్యత్తులో మరింత ఉత్తమంగా రాణించాలని ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఆకాంక్షించారు.

# అంబేద్కర్ కూడలి అభివృద్ధికి మంత్రి కింజరాపు ప్రత్యేక దృష్టి

**టెక్కలి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** టెక్కలి లోని అంబేద్కర్ కూడలి అభివృద్ధి, విస్తరణపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు.బుధవారం టెక్కలి పర్యటనలో భాగంగా మంత్రి స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ కూడలిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులు,ప్రజల రాకపోకల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని కూడలినివిస్తరించడంఅత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కూడలి మధ్యలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహాన్ని మరింత గౌరవప్రదంగా ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతానికి ప్రత్యేక శోభ చేకూరుతుందని మంత్రి సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సమాలోచనలు జరిపిన అనంతరం అవసరమైన తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు,అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించిన చర్యలు త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

## ఇంటర్ ఫలితాలలో కృష్ణాదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభంజనం



**గొలుగొండ , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలంలో నేడు విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో కృష్ణాదేవిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఘనవిజయం సాధించారు. ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాల కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ ఫలితాల విశ్లేషణను పరిశీలిస్తే, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 92.85 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో ఎం.పి.సి విభాగం 94 శాతం, బై.పి.సి విభాగం 93 శాతం మరియు సి.ఈ.సి విభాగం 90.శాతంతో మెరుగైన ఫలితాలను సాధించాయి. అలాగే ప్రథమ సంవత్సరంలో మొత్తం 89.90 శాతం ఉత్తీర్ణత సాధించగా, బై.పి.సి విభాగం 97.22 శాతం, ఎం.పి.సి 90 శాతం మరియు సి.ఈ.సి 81 శాతం ఫలితాలను అందుకున్నాయి. విద్యార్థుల వ్యక్తిగత ప్రతిభ విషయానికి వస్తే, ద్వితీయ సంవత్సరంలో ఎస్. అమృత (బై.పి.సి) 980 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలవగా, ఎన్. సాయి భార్గవి (ఎం.పి.సి) 942 మార్కులతో, పి. మనోహర్ (సి.ఈ.సి) 883 మార్కులతో అగ్రస్థానాల్లో నిలిచారు. ప్రథమ సంవత్సరంలో కె. దుర్గ (బై.పి.సి) 423 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, జి. కుసుమ (ఎం.పి.సి) 418 మార్కులు, వై. రేవతి (సి.ఈ.సి) 368 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీహరి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఎంతో అండగా నిలిచాయని తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల కోసం నిర్వహించిన ప్రత్యేక తరగతులు మరియు స్టడీ అవర్స్ ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె. శ్రీహరి, ఇన్ చార్జి ప్రిన్సిపాల్ ఆర్. గంగరాజు మరియు అధ్యాపక బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ కి శుభాకాంక్షలు




**విశాఖపట్నం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఐటీ, విద్యాశాఖ మంత్రి, యువనాయకులు నారా లోకేష్ నియమితులైన సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, తండ్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యాలను వారసత్వంగా అందిపుచ్చుకుని నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడిగా ఎదిగారని కొనియాడారు. పార్టీ పట్ల అంకితభావం, ప్రజల పట్ల బాధ్యతతో ఆయన చూపుతున్న నాయకత్వం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ఆధునికీకరించడంలో, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతను పెంచడంలో, డిజిటల్ విద్యను ప్రోత్సహించడంలో లోకేష్ గారు తీసుకొస్తున్న మార్పులు ప్రశంసనీయమని పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పిస్తూ భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తున్నారని అన్నారు. అలాగే ఐటీ శాఖలో పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపే దిశగా లోకేష్ కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేస్తూ ముందుండి నడిపిస్తున్న ఆయన నాయకత్వం తెలుగుదేశం పార్టీకి మరింత శక్తిని, కొత్త దిశను అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు.

## 16 గ్రామ పంచాయతీల ఓటర్ జాబితా విడుదల : తహసిల్దార్ అన్నాజీ రావు




**గూడెంకొత్తవీది, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మండల ప్రజాస్వామ్య ప్రక్రియను మరింత బలోపేతం చేసే దిశగా తహసీల్దార్ కార్యాలయంలో 16 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్ జాబితాలను అధికారులు ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణబాబు, తహసీల్దార్ అన్నజీరావు, ఉప మండల అభివృద్ధి అధికారి రత్నకుమార్ పాల్గొని జాబితాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తన పేరు ఓటర్ జాబితాలో ఉన్నదీ లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఏవైనా పొరపాట్లు, తప్పులు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అలా చేస్తే సకాలంలో సవరణలు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో ఓటర్ జాబితాలను ప్రదర్శించామని, ప్రజలు దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి వివరాలను పరిశీలించుకోవచ్చని వివరించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి కలిగిన ప్రాథమిక హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ కిట్లంగి బాలకృష్ణ, జీకేవీధి పంచాయతీ కార్యదర్శి పండ్రా పాల్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలపడుతుందని, ఓటర్ జాబితాల పరిశీలన ద్వారా పారదర్శకత పెరుగుతుందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత ,శాంతి భద్రతల పై ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు



**అనకాపల్లి , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్ కేసులు, రోడ్డు ప్రమాదాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.?జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని ఎస్పీ ఆదేశించారు. హెల్మెట్ లేకపోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్‌లపై కఠినంగా వ్యవహరించాలి.పెండింగ్ చలానాలు చెల్లించని వాహనాలను సీజ్ చేసి, రవాణా శాఖ ద్వారా లైసెన్సుల రద్దుకు సిఫార్సు చేయాలి. మహిళా సంరక్షణ కార్యదర్శుల ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులపై అవగాహన కల్పించాలి.నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, జీవీఎంసీ రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదకర ప్రాంతాల్లో సాండ్ డ్రమ్స్, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు మరియు రేడియం స్టిక్కర్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలి.సెజ్ (ఎస్ ఈ జెడ్) ప్రాంతాలు, బ్రాండిక్స్ బస్సు డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ప్రమాద చిత్రాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావాలి.రౌడీ షీటర్లకు ప్రతివారం కౌన్సిలింగ్ నిర్వహించి, రూ. 1 లక్షకు బైండోవర్ చేయాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయాలి.ఎన్.డి.పి.ఎస్ (ఎన్ డి పి ఎస్) కేసుల్లో తరచూ నేరాలకు పాల్పడుతున్న వారిపై పిట్ ఎన్.డి.పి.ఎస్ కింద కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపాలి. సైబర్ నేరాలు మహిళలపై జరుగుతున్న నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన సదస్సులు నిర్వహించాలి. దర్యాప్తులో ఫేస్ రికగ్నిషన్ సర్విలియన్స్, సీసీటీఎన్ఎస్ మరియు 'ఈ-సాక్ష్య', 'యాప్ 360' వంటి అప్లికేషన్లను విరివిగా వాడి కేసుల చేధనలో వేగం పెంచాలి. తప్పిపోయిన బాలబాలికల గుర్తింపు మరియు చోరీకి గురైన వాహనాల ఆచూకీ కోసం సాంకేతికతను జోడించాలి. పారిశ్రామిక ప్రాంతాల పోలీస్ స్టేషన్లలో ఎస్.ఓ.పి పక్కాగా అమలు చేయాలి. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి.?స్టేషన్లలో నిల్వ ఉన్న బాణాసంచా/పేలుడు పదార్థాలను కోర్టు అనుమతితో ఫైర్ ఆఫీసర్ సమక్షంలో నాశనం చేయాలి. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా సి సి టి ఎన్ ఎస్ లో డేటా అప్లోడ్ చేయుటలో జిల్లాలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పీసీలు పి.శ్రావణ్ కుమార్, ఎం.వంశీకృష్ణ, వై.వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ ఎన్.మహేష్, ఎస్.జయశ్రీ, ఎం.వీరు నాయుడు, ఎల్.జగదాంబలకు ఎస్పీ గారు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.?ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, వివిధ విభాగాల డీఎస్పీలు ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, బి.మోహనరావు, ఇ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, గణేష్, సేనం రమేష్, పిల్లా రమేష్ సీఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# శ్రమదానంతో రోడ్డు నిర్మాణం

**- అధికారులకు వినతులు అందించిన స్పందించని వైనం**

**- తప్పని పరిస్థితిలో గ్రామస్తుల శ్రమదానం**



**పెదబయలు, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** రహదారి సౌకర్యం కోసం గిరిజనులు అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి దరఖాస్తుల సమర్పించిన స్పందించకపోవడంతో ఎట్టకేలకు శ్రమదానంతో ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేపట్టిన వైనం అల్లూరి సీతారామరాజు జిల్లాలో చోటుచేసుకుంది. ఈ సమస్యపై గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మణుగూరు బాబుజి మాట్లాడుతూ ?అల్లూరి జిల్లా పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీ లో గల మారుమూల కిండలం గ్రామం నుంచి దొండగరువు వరకు 5 కిలోమీటర్లు వరకు రోడ్డు కావాలని గ్రామస్తులు గతేడాది నుంచి డిమాండ్ చేస్తునే ఉన్నారు. అయినా అధికారులు పట్టించుకోవట్లేదు, గతం లో అనేక సార్లు స్పందన లో వినతులు సమర్పించిన, ఎండార్స్మెంట్ కాపీ ఇవ్వడమే తప్పా రోడ్డు చేయట్లేదని గ్రామస్తులు ఆవేదన. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మణుగూరు బాబూజీ మాట్లాడుతూ .. మొయ్యలగుమ్మి మెయిన్ రోడ్డు నుంచి కిండలం వరకు తారు రోడ్డు ఉన్నప్పటికీ కిండలం నుంచి 5 కిలోమీటర్లుహా దూరంగా ఉన్నా సీమనేరోడి విధి మీదుగా దొండగరువు కి మాత్రం ఎటువంటి రహదారి సదుపాయం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వాలు పట్టించుకోక 2 రోజులు గ్రామస్తులు శ్రమదానంతో రహదారి నిర్మించుకున్నారు సుమారుగా 30 గడపలు ఉండే ఈ వీధికి రహదారి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నమన్నారు. అంతేకాకుండా మద్దిగరువు మార్కెట్, పాడేరు, జి మాడుగుల వెళ్లి నిత్యవసర సరుకులు, రేషన్ ఈ మార్గనే నడుచుకుని వెళ్లి తెచ్చుకుంటున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు, ఆరోగ్యం బాగులేకపోయినా సమయానికి అంబులెన్సు రాలేక కిండలం వద్దకు మెయిన్ రోడ్డు వరకు డోలిమోతాలతో తీసుకెళు న్నమన్నారు, చిన్న వర్షం పడిన ఈ రహదారి గుండా నడవలేకపోతున్నమని అంటున్నారు. కనీసం గృహాలు నిర్మించుకోవాలన్నా సిమెంట్, ఇసుక, ఇటుకలు వంటివి కిందకి మరొక కూలి ఇచ్చి గుర్రాలతో మోసుకెళ్తున్నామని కావున తక్షణమే మా కిండలం నుంచి సీమనేరడి మీదుగా దొండగరువు గ్రామం వరకు రహదారి నిర్మాణం మంజూరు చేయాలనీ గ్రామస్తులు ప్రభుత్వానికిడిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులుహా కిముడు శాస్త్రి బాబు, సర్భంనాయుడు, మత్యరాజు, గంగరాజు (పెసా ) మహేష్, సన్యాసి నాయుడు, చిరు, చందు, చిన్నలదొర, బాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెన్సెస్ - 2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) లో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**-సెల్ఫ్ ఎన్యుమరేషన్ లో ఎన్యూరేటర్లు, సూపర్వైజర్లు బాధ్యతతో విధులు నిర్వహించాలి.**

**- ఏప్రిల్ 16 నుండి 30 వరకు జరుగనున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ ( స్వీయ గణన) కార్యక్రమం ఎన్యుమరేటర్లు విజయవంతంగా పూర్తి చేయాలి: జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**





**విశాఖపట్నం , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** సెన్సెస్ 2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్( స్వీయ గణన) ప్రజలు భాగస్వామ్యం కావాలని, సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు ఎంతో బాధ్యతతో విధులు నిర్వహించి సకాలంలో త్వరగా పూర్తిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్, ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన నగర పరిధిలోని లంకపల్లి బుల్లయ్య కాలేజీలో 2027 జన గణన కార్యక్రమంలో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ (స్వీయ గణన) కు సంబంధించి ఎన్యూము రేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్, అడిషనల్ సెన్సస్ అధికారి డి.వి. రమణమూర్తి, ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ కే శివప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ సెన్సస్ 2027 కు సంబంధించిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం ఏప్రిల్ 16 నుండి 30 వరకు జరుగనున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్( స్వీయ గణన) కార్యక్రమం జరుగుతుందని, స్వీయ గణనలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని, సెల్ఫ్ ఎన్యుమరేషన్ లో ఎన్యూమురేటర్లు ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. జనగణన ప్రారంభించి 155 సంవత్సరాలు అయిందని, 1871 నుండి దశలవారీగా జనగణన జరిగినప్పటికీ, 1881లో సంపూర్ణ జన గణన జరిగిందని, అలాగే 2011లో జనగణన చేయడం జరిగిందని ఇప్పుడు దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానంలో జనగణన జరుగుతుందని, ఇది ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. స్వీయ గణన ప్రక్రియను సులభతరం చేసేందుకు వెబ్సైట్ ష్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ అందుబాటులో ఉందని , ఈ వెబ్సైట్ లో ప్రజలు స్వయంగా స్వీయ గణనలో నమోదు కావాలని ప్రజలకు అవగాహన పరచాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు ఎన్యుమురేటర్లు, సూపర్వైజర్లకు జన గణనకు సంబంధించిన శిక్షణ ఉంటుందని, రెండో రోజు జనగణలలో ఉన్న 33 ప్రశ్నల పై పూర్తి అవగాహన కలిగి ఉండటంపై అవగాహన కార్యక్రమం, మూడో రోజు ఫీల్డ్ లోకి వెళ్లి సర్వేలో పాల్గొనడం మొదలైనవి ఉంటాయన్నారు. ఎన్యుమురేటర్లు జన గణన నిర్వహించేటప్పుడు ప్రజలు అడిగే ప్రశ్నలకు, వారి అనుమానాలను నివృత్తి చేసేందుకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, జనగణన నిర్ణీత సమయంలో త్వరిత గతిన పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. మే 1 వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించి ఈ జనాభా గణన కార్యక్రమం నిర్వహించేందుకు పూర్తిగా శిక్షణ పొందాలని వారికి సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీలు పిపిపి పద్ధతి ద్వారా ఎన్యుమురేటర్లకు,సూపర్వైజర్లకు శిక్షణకు సంబంధించి అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఏప్రిల్ 16 నుండి 30 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ లో స్వీయ గణన లో ఏ విధంగా నిర్వహిస్తారని ప్రిన్సిపల్ సెన్సెస్ ఆఫీసర్ శిక్షణ పొందుతున్న వారిని ఆరా తీశారు.ి అనంతరం ఎన్యుమురేటర్లకు, సూపర్వైజర్లకు సంబంధిత నియమావక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగార్జున, సహాయక వైద్యాధికారి బి. ప్రసాదరావు, రెవిన్యూ ఆఫీసర్లు ఎల్లమనాయుడు ,ఏ .అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గా అదరగొట్టాడు! మంజునాథ్ కు అభినందనలు వెల్లువ!!



**ముంచంగిపుట్టు, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఇప్పటి దాకా స్వాతంత్ర్య సమరయోధులు,పౌరాణిక రంగాలకు సంబంధించిన సుప్రసిద్ధ వ్యక్తులను గూర్చి ఏకపాత్రాభినయం సన్నివేశాలను వీక్షించాం.నేడై తే వైవిధ్యం గా తొలిసారి మన భారత రాజ్యాంగం నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర పై ఓవిద్యార్థి ప్రదర్శించిన ఏకపాత్రాభినయ సన్నివేశం అందర్నీ ఆకర్షించింది.అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా ముంచంగిపుట్టు మండలం సెల్లుంపుట్టు ప్రాథమిక పాఠశాల కు చెందిన బురిడి మంజునాథ్ ఈ పాత్రలో పూర్తిగా ఇమిడి పోయాడు.అచ్చు అంబేద్కర్ నే పోలిఉండే వేషధారణలో ఆకట్టుకున్నాడు.నల్లటి కోటు ధరించి పుస్తకం చేత బట్టి వేదిక పైకి దర్శనమిచ్చాడు.వ్యక్తి గత పరిచయం నుంచి బాల్యం ఆపై రాజ్యాంగం నిర్మాణం దాకా సామాజికంగా ఎదుర్కొన్న తమ సంక్లిష్టమైన అనుభవాలను సోదాహరిస్తూ హావభావాలతో రక్తి కట్టించాడు.డైలాగ్ డెలివరీ లోను అవలీలగా ఇమిడిపోయాడు.నటనా చాతుర్యం లోను మంజునాథ్ విశేషంగా అబ్బులు పరిచాడు.అక్కడే ఉన్న, అధికారులుతో సహా సభా ప్రాంగణం కరతాళ ధ్వనులతో మార్మోగిపోయింది.ఈ సందర్భంగా పాత్రధారి మంజునాథ్ ను కొనియాడుతూ ప్రేక్షకులనుంచి అభినందనలు వెల్లువెత్తాయి.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రం ముంచంగిపుట్టు అంబేద్కర్ పార్క్ లో ఆ విద్యార్థి ఈ ఈవెంట్ ను నిర్వహించాడు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కాశీబుగ్గ సబ్ డివిజన్ నూతన డీఎస్పీ



**శ్రీకాకుళం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** కాశీబుగ్గ సబ్‌డివిజన్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన టి. భవాని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, డీఎస్పీ భవాని కి శుభాకాంక్షలు తెలియజేసి, సబ్‌డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే నేరాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

## త్రాగునీటి సమస్యలపై పిఓ ఆదిత్య వర్మ పరిశీలన



**అరకులోయ, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా అరకులోయ మండలం గన్నెల పంచాయితీ గన్నెల గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ బుధవారం స్వయంగా పరిశీలించారు. గ్రామంలో సరైన త్రాగునీరు అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు కాలుష్యంతో కూడిన మురికి నీటిని వినియోగిస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ప్రాజెక్ట్ అధికారి వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి ఆర్డబ్ల్యూఎస్ గ్రామీణ సరఫరా విభాగం అధికారులకు సమాచారం అందించారు. సమాచారం త్వరతగితన విస్కరించి గ్రామస్తులకు శుద్ధమైన తాగు నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో నీటి సమస్యను త్వరలోనే పరిస్కారం అవుతుందని ఆశభావం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో గన్నెల ప్రాథమిక ఆరోగ్య సిబంది ఆమలగూడ పెసా క్లస్టర్. కార్యదర్శి ఎస్. గురుమూర్తి. వైఎస్ఆర్సిపి. పంచాయతీ కమిటీకార్యదర్శి. శెట్టి ఆనందరావు. ముప్పిడి కోటి. శ్రీను శెట్టి.అప్పాలు. బాలరాజు గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు

## పట్టు మహాదేవి కోనేరు అభివృద్ధి పనులు వేగవంతం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**టెక్కలి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టు మహాదేవి కోనేరు సుందరీకరణ పనులను ప్రణాళికాబద్ధంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం టెక్కలి పర్యటనలో భాగంగా కోనేరు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కృష్ణమూర్తి కోనేరు అభివృద్ధి ప్రణాళికపై వివరణ ఇచ్చారు. రక్షణ గోడ నిర్మాణం, రివిటింగ్ పనులు, వాకర్స్ ట్రాక్, పచ్చదనం పెంపు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టు మహాదేవి కోనేరు పట్టణానికి మణిహారంలా నిలిచేలా తీర్చిదిద్దాలని, ప్రజలు, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలని సూచించారు. పనులు నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయడంతో పాటు నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అంతకుముందు కోనేరు సమీపంలోని శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు వేదమంత్రాల మధ్య ఆశీస్సులు అందించగా, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామసభకు సన్నాహాలు

**- ప్రజలు వినియోగించుకోవాలి : పంచాయతీ కార్యదర్శి**



**గూడెంకొత్తవీది, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మండలంలోని జీకేవీధి పంచాయతీ కేంద్రంలో ఈనెల 16వ తేదీన గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి పంద్ర పాల్ తెలిపారు. మంగళవారం ఆయన ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు గురువారం ఈ గ్రామసభను నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గిరిజనులు, ప్రజలు తమ సమస్యలను ఈ గ్రామసభలో ముందుకు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామసభలో వచ్చిన సమస్యలను చర్చించి, తీర్మానాలు చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామసభలు కీలక వేదికలని పేర్కొంటూ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధికి గ్రామసభలు బలమైన పునాదులని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## కూటమి నాయకుల పరామర్శ నిత్యవసరాలు పంపిణీ



**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మంగళవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో ఇళ్లు, నిత్యవసర సరుకులతో పాటు కొంత నగదు కూడా పూర్తిగా కాలిపోయింది. ఘటన అనంతరం బాధిత కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల, టీడీపీ నాయకులు చిక్కాల విజయబాబు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం స్థానిక రెవెన్యూ అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరపున తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు. అదే విధంగా జనసేన స్థానిక నాయకులు మతికాన ఆదినారాయణ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామస్వామి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఉపాధ్యక్షులు బాలు గోవింద, శివ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ రామలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాన కృష్ణ, గొలగాని సాయి, ఆర్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం ఉదయం స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు బాలి రాంబాబు నాయుడు (బి.ఆర్.బి) తన సొంత నిధులతో బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, 5 లీటర్ల నూనెతో పాటు ఇతర నిత్యవసర సరుకులు అందజేశారు.

## పశువులకు వ్యాక్సిన్, బ్లడ్ శాంపిల్, ముమ్మరం చేస్తున్న పశుసంవర్ధక శాఖ డాక్టర్ మోక్ష

**- పశువులు మృతి చెందిన రైతు కుటుంబాలకు, నష్ట పరిహారం చెల్లించాలి : ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ**



**పాడేరు , ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** పశువులు చనిపోకుండా ముందస్తుగా పెదబయలు మండలం గోమంగి సరియాపల్లి, డెంద్రాయిపుట్టు, మరియు బొంగరం పంచాయతీ మొట్టలగుమ్మి గ్రామాలలో పశువులకు బ్లడ్ శాంపిల్, టీకాలు, ముమ్మరం చేస్తున్న పశుసంవర్ధక శాఖ పెదబయలు ఇన్చార్జి డాక్టర్ మోక్ష. వారు మాట్లాడుతూ: గోమంగి గ్రామాలలో గాంధపువ్వులు తినడంతో పశువులు మృత్యువాత పడుతుందని, రైతులు తమకు సమాచారం అందించడంతో పశువులు చనిపోకుండా ముందస్తుగా , పశువులకు బ్లడ్ శాంపిల్, టీకాలు, మరియు రైతులకు అవగాహన కల్పిస్తూ వ్యాక్సిన్ ముమ్మరం చేస్తున్నామని డాక్టర్ అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ: తొలకరి వర్షం సమయంలో గోమంగి పంచాయతీ పలు గ్రామాలలో తదితర పంచాయతీ గ్రామాలలో గంధ పువ్వులు తిని పశువులు ఎక్కువగా మృతి చెందుతుందని, ప్రభుత్వం అధికారులు వాటిపై పరిశోధన చేసి, రైతుల పశువులు మృత్యువాత పడకుండా కాపాడాలని, ఇప్పటివరకు పశువులు చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుడకోట జీమా మరియానానా సుబ్రహ్మణ్యం, రాజు, శేఖర్, పీూంజ పెరవేట్ కుమారి, మరియు రైతులు కుంబిడి గణపతి రావు, కుంబిడి కోటి బాబు, కే శివ బాబు, కే నాగేంద్రబాబు, కే మురళి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు చిన్న శ్రీను పరామర్శ,సహాయం అందజేత





**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలంలోని లోడగలవారి కాలనీ, చందక పంచాయితీలో నిన్న మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో మూడు పూరిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక ఇంట్లో భద్రపరిచిన సుమారు రూ.7 లక్షల నగదు, నాలుగు తులాల బంగారం అగ్నికి ఆహుతి కావడంతో బాధిత కుటుంబాలు భారీ ఆర్థిక నష్టాన్ని కలిగించాయి. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఘటన స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలను స్థానికుల నుంచి ఆరా తీశారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆయన, ఈ క్లిష్ట పరిస్థితుల్లో వారికి సంపూర్ణ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం సంచి, నిత్యావసర సరుకులు, అలాగే రూ.5,000 నగదు సహాయాన్ని చిన్న శ్రీను చేతుల మీదుగా అందజేశారు. అగ్నిప్రమాద ఘటనపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకటరావు, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, ముసలి నాయుడు, బోని అప్పలనాయుడు, దాము, బంక శ్రీను, రాంబాబు, శ్రీను, జగన్, మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు కంకిపాటి వీరన్న పడాల్ కు సన్మానం



**చింతపల్లి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** చింతపల్లి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారిని దర్శిం చుకు న్నారు. జిల్లా అధ్యక్షులు శతక బుల్లిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కంకిపాటి వీరన్న పడాల్, సీనియర్ నాయకులు సాగిన కృష్ణ పడాల్, లకే రమణ, బద్నేని రాంబాబు, వంతల బాబురావు, గెమ్మేల రామచందర్, శెట్టి ప్రసాద్, వంతల గోపీనాథ్, కోర్ర సూరిబాబు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముత్యాలమ్మ జాతర అల్లూరి జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత గల ఆధ్యాత్మిక వేడుకగా పేర్కొన్నారు. జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. అమ్మవారి కృపతో జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ సర్పంచ్ కంకిపాటి వీరన్న పడాల్‌ను మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, జడ్పీటీసీ సభ్యులు పోతురాజు బాలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపులేటి వినాయకరావు తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మాజీ ఎంపీపీ యేచూరి లక్ష్మీనారాయణకు పరామర్శ



**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఆనంద పురం మండల మాజీ ఎంపీపీ యేచూరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) బుధవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన లక్ష్మీనారాయణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆనందపురం ఎంపీపీ ప్రతినిధి మజ్జి వెంకటరావు, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, ముసలి నాయుడు, బోని అప్పలనాయుడు, దాము, బంక శ్రీను, రాంబాబు, శ్రీను, జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకుల పరామర్శ,నిత్యవసరాలు పంపిణీ

**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** మంగళవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో ఇళ్లు, నిత్యవసర సరుకులతో పాటు కొంత నగదు కూడా పూర్తిగా కాలిపోయింది. ఘటన అనంతరం బాధిత కుటుంబాలు నిరాశ్రయుల య్యాయి. సంఘటన విషయం తెలుసుకున్న రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల, టీడీపీ నాయకులు చిక్కాల విజయబాబు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం స్థానిక రెవెన్యూ



అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరపున తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు. అదే విధంగా జనసేన స్థానిక నాయకులు మతికాన ఆదినారాయణ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రామస్వామి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఉపాధ్యక్షులు బాలు గోవింద, శివ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ రామలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాన కృష్ణ, గొలగాని సాయి, ఆర్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం ఉదయం స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు బాలి రాంబాబు నాయుడు (బి.ఆర్.బి) తన సొంత నిధులతో బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, 5 లీటర్ల నూనెతో పాటు ఇతర నిత్యవసర సరుకులు అందజేశారు.

# మౌంటెన్ డ్యూ కొత్త ప్రచారకర్తగా మహేష్ బాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ప్రముఖ శీతల పానీయాల బ్రాండ్ 'మౌంటెన్ డ్యూ' (పెప్సీకో ఇండియా) తన సరికొత్త ప్రచార చిత్రాన్ని (టీ వీ సీ) సూపర్ స్టార్ మహేష్ బాబుతో విడుదల చేసింది. "డర్ కే ఆగే జీత్ హై" (భయాన్ని జయిస్తేనే విజయం) అనే నినాదంతో సాగే ఈ యాక్షన్ ప్యాక్డ్ అడ్వర్టైజ్మెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రముఖ దర్శకుడు అలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వంలో రూపొందిన ఈ ప్రకటనలో మహేష్ బాబు సాహసోపేతమైన విన్యాసాలు చేస్తూ, భయాన్ని ఎదిరించి విజయం సాధించే వ్యక్తిగా కనిపిస్తారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేలా కేవలం రూ. 20లకే 400 మి.లీ పెట్ బాటిల్ ను మౌంటెన్ డ్యూ అందుబాటులోకి తెచ్చింది. ఈ ప్యాక్‌తో పాటు 1.25 లీటర్ల బాటిల్ రూ. 50కి, 2.25 లీటర్ల బాటిల్ రూ. 90కి అన్ని రిటైల్ మరియు ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో లభిస్తాయని ఈ సందర్భంగా పెప్సీకో ఇండియా కేటగిరీ హెడ్ అకాంక్షా దలాల్ చెప్పారు. ఈ ప్రచారాన్ని టీవీ, డిజిటల్ మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా దేశవ్యాప్తంగా భారీగా నిర్వహించనున్నారు.


WANTED REPORTERS

మనం
మనం కోసం అక్షర యజ్ఞం...

రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు.

కావలసిన జిల్లాలు

విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, మన్యం (పార్వతీపురం)

పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.


ఆసక్తి కలవారు సంప్రదించగలరు

విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)

ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్

e-mail id : journalist.tilak03@gmail.com సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# డిస్టిక్ లో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన రోలుగుంట గవర్నమెంట్ కాలేజ్ కొవ్వూరు విద్యార్థి మేధా




**రోలుగుంట, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫలితాల్లో డిస్టిక్ లో రోలుగుంట గవర్నమెంట్ కాలేజ్ ప్రతిభ సంచలన ఫలితాలు నమోదు చేసుకుంది ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు అత్యంత మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశాల కీర్తిని విని మోడింపజేశారు ఈ ఫలితాల్లో ప్రథమ సంవత్సరంలో 156 మంది లో 122 మంది ఉ త్తర నేత సాధించారు అలాగే ద్వితీయ సంవత్సరంలో 144 హాజరు అవ్వగా 122 పాస్ అయ్యారు అలాగే రెండు సంవత్సరాలు ఎంపీసీ విద్యార్థి లో కొవ్వూరు గ్రామానికి చెందిన మనసాల రాము లేటు పుష్ప కుమార్తె మలసాల మేదశ్రీ ఎంపీసీ1000 కి 981 మార్కులతో డిస్టిక్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది అని కళాశాల ప్రిన్సిపాల్ అప్పలరాజు తెలిపారు కొవ్వూరు గ్రామానికి చెందిన మాసాడ నాని బాబు లక్ష్మి కుమార్తె మాసాడా యమునా బైపిసి 1000 కి 970 మార్కులు సాధించి కాలేజీ టాపర్గా నిలిచింది కాలేజీ ప్రిన్సిపాల్ అప్పలరాజు తెలిపారు వీరిద్దరూ ఒకే గ్రామానికి చెందిన వాళ్లు కావడం వల్ల కొవ్వూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు మొదటి సంవత్సరం బైపిసి లో వాసంతి 455 కి 446 మార్కులు సాధించి కళాశాల మొదటి స్థానం ఎంపీసీలో ఆర్ శరత్ కుమార్ 470 కి 459 మార్కులు సాధించి రెండో స్థానం దక్కించుకున్నారు కళాశాల ప్రిన్సిపల్ అప్పలరాజు విద్యార్థులు ఫలితాలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వైస్ ప్రిన్సిపాల్ సాయి మా కళాశాల జిల్లా విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు

# టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోరాడ రాజబాబు

## - టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం - కార్యకర్తల్లో జోష్



**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన యువ రాజకీయ నాయకుడు కోరాడ రాజబాబు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతను అందుకున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో ఆయనను కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం పట్ల మండలవ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ నియామకంతో ఆనందపురం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా యువతలో అపారమైన ఉత్సాహం నెలకొంది. పార్టీ శ్రేణులు ఒకవైపు శుభాకాంక్షల జల్లు కురిపిస్తుండగా, మరోవైపు భవిష్యత్ రాజకీయ దిశలో ఇది మరింత బలాన్ని ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి సంబరాలు జరుపుకుంటూ, “ఇది మన గ్రామానికి, మన మండలానికి గర్వకారణం” అని హర్షం వ్యక్తం చేశారు. వేములవలస గ్రామ యువతలో స్ఫూర్తిదాయక నాయకత్వ లక్షణాలతో ఎదిగిన రాజబాబు, ప్రారంభ దశ నుంచే ప్రజాసేవను తన లక్ష్యంగా ఎంచుకున్నారు. స్థానిక సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించడం వంటి అంశాల్లో ఆయన చురుకైన పాత్ర పోషించారు. గ్రామస్థాయిలో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం, నేడు రాష్ట్ర స్థాయికి చేరుకోవడం విశేషంగా నిలుస్తోంది. ఆనందపురం మండల రాజకీయ చరిత్రలో యువతను సమీకరించి పార్టీ బలోపేతానికి బలమైన పునాది వేసిన నాయకుల్లో ఆయన ఒకరుగా గుర్తింపు పొందారు. గతంలో ఆయన మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) గా సేవలందించి, అభివృద్ధి కార్యక్రమాల అమలులో తనదైన ముద్ర వేశారు. రహదారుల అభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యా రంగ పురోగతి వంటి అంశాల్లో ఆయన కృషి ప్రజల్లో మంచి గుర్తింపును తెచ్చింది. ప్రత్యేకంగా ఆనందపురం మండలంలో టీడీపీ యువతలో పెరుగుతున్న ఉత్సాహానికి రాజబాబు నాయకత్వమే ప్రధాన కారణమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. యువ కార్యకర్తలను ఒక తాటిపైకి తెచ్చి, వారిని పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంలో ఆయన ప్రత్యేక శైలి అందరి ప్రశంసలు పొందింది. ఇది ఇలా ఉండగా ఈ పదవి అతనికి వరించడం రెండోసారి .రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియామకంతో ఆయన బాధ్యతలు మరింత విస్తరించనున్నాయి. పార్టీ సంస్థాగత బలోపేతం, యువ నాయకత్వ అభివృద్ధి, ప్రజా సమస్యలపై సమర్థంగా స్పందించడం వంటి కీలక అంశాల్లో ఆయన పాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఈ సందర్భంగా ఆనందపురం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో మండలాన్ని మరింత బలమైన రాజకీయ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేస్తామని తెలిపారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన నాయకుడిగా కోరాడ రాజబాబు ప్రయాణం యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని స్పష్టమవుతోంది. ఆల్ ది బెస్ట్ కోరాడ రాజబాబు.

# లాడ్జిలో యువతి అనుమానాస్పద మృతి



**విశాఖ క్రైమ్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం నగరంలో మరో అనుమానాస్పద మృతి ఘటన కలకలం రేపింది. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ నగర్ ప్రాంతంలోని ఒక లాడ్జిలో యువతి మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, జోడుగుళ్ల పాలెం ప్రాంతానికి చెందిన శాంతి కుమారి అనే యువతి లాడ్జి గదిలో ఉరేసుకుని మృతి చెందినట్లు తెలిసింది. అయితే మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఇది ఆత్మహత్యా? లేక ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు అన్ని అంశాలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. గదిలో ఉన్న పరిస్థితులు, సీసీటీవీ ఫుటేజ్, మరియు ఇతర ఆధారాలను సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రి కి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం, ఘటన జరిగిన సమయంలో లాడ్జిలో ఉన్న సిబ్బంది మరియు ఇతర సంబంధిత వ్యక్తుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలను తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఆరిలోవ ఎస్సై కృష్ణ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో సాగర్ నగర్ వాసులు ఉలిక్కి పడ్డారు.

# పోషణ పక్వాడ లో “స్వాప్ ది స్నాక్” నిర్వహణ



**ఆనందపురం, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం వేములవలస, గుడిలోవ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఈరోజు పోషణ పక్వాడ మహోత్సవాల భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులకు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా “స్వాప్ ది స్నాక్” అనే కార్యక్రమాన్ని నిర్వహించి, పిల్లలకు సాధారణంగా ఇచ్చే జంక్ ఫుడ్‌కు బదులుగా ఇంట్లో తయారు చేసే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పిల్లల ఆరోగ్యంపై జంక్ ఫుడ్ ప్రభావం ఎలా ఉంటుందో, పోషక విలువలున్న ఆహారం ఎందుకు అవసరమో సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. తల్లిదండ్రులకు ఇంటి వద్దే సులభంగా తయారు చేయగల పోషకాహార వంటకాల గురించి సూచనలు ఇచ్చారు. పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి సమతుల్య ఆహారం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్లు రత్నం , శిరీష, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.